క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతం



నెల్లూరు(బృందావనం): రంగనాయకులపేటలోని ది ఐరన్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆర్య వైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉభయకర్తలుగా వలేటి ప్రభాకర్‌రావు, పద్మాక్షి దంపతులు వ్యవహరించారు. సుమారు 200 మందికి ప్రసాదాన్ని అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీధర్‌రావు, కార్యదర్శి చుండూరు కృష్ణమూర్తి, కోశాధికారి అద్దేపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల రక్షణకు చట్టాన్ని తీసుకురావాలి



నెల్లూరు(బారకాసు): జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని పలువురు జర్నలిస్ట్ నేతలు కోరారు. గాంధీబొమ్మ వద్ద సేవ్ జర్నలిజం డేను ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు రమేష్, సామ్నా జిల్లా అధ్యక్షుడు రామ్మూర్తి, సహాయ కార్యదర్శి నరేంద్ర, కోశాధికారి హనోక్, సభ్యులు ప్రతాప్, నరసింహులు, గోపీనాథ్, శేఖర్‌బాబు, జ్యోతిచౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఖైదీలు పరివర్తన చెందాలి

కావలి: కావలి సబ్ జైలు, డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ జైల్లో గాంధీ జయంతి సందర్భంగా ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. మొదట గాంధీ ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. సబ్ జైలు సూపరింటెండెంట్ కె.చిన్నసుబ్బయ్య, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ డి.మనోహరరెడ్డి, డైరెక్టర్ కె.తాతిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ తప్పులు చేసి జైలుకు వచ్చి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, పరివర్తన చెంది, జైలు నుంచి విడుదలైన తర్వాత సత్ప్రవర్తనతో సమాజంలో కలిసి ఉన్నత జీవితం గడపాలన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు. అనంతరం ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

కోర్టు ప్రాంగణంలో పిచ్చి మొక్కల తొలగింపు



కావలి: స్వచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా కావలి కోర్టు ప్రాంగణంలో సోమవారం కావలి సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కోర్టు ప్రాంగణంలో పిచ్చి మొక్కలను చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. వరలక్ష్మి, బార్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ కాటా సురేందర్‌రెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ జీ కృష్ణమోహన్, న్యాయవాదులు సాయి ప్రసాద్, ఓ బాలాజీ, పి.సునీల్ కుమార్‌సింగ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

ఆత్మకూరు: ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో ఆత్మకూరు నుంచి జిల్లా క్రీడలకు ఎంపికైన విద్యార్థుల్లో ఇద్దరు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ నిర్వాహకులు తెలిపారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి జి శివమణి, ప్రియదర్శిని కళాశాల విద్యార్థి వై.వెంకట అభిరామ్ ఇటీవల జరిగిన అండర్–19 కేటగిరీలో ఎంపికయ్యారు. ఈ నెల 6వ తేదీ మదనపల్లిలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

రాష్ట్ర కబడ్డీ పోటీలకు కావలి విద్యార్థినులు

కావలి: రాష్ట్ర అండర్–17 కబడ్డీ ఎంపికలు నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో సోమవారం జరిగిందని, కావలిలో జవహర్ భారతి జూనియర్ కళాశాల విద్యార్థినులు క్రీడా ప్రతిభను చాటుకుని ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఎం.శామ్యూల్‌రాజ్, పీడీ బ్రహ్మయ్య తెలిపారు. కీర్తన, అఖిల, మాలిని, రేవతి, శశిరేఖ ఎంపిక కావడంతో వారిని కళాశాల కరస్పాండెంట్, డైరెక్టర్లు అభినందించారు.

బాపూజీ ఆదర్శాలు చిరస్మరణీయం

- ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ముత్తుకూరు : జాతిపిత మహాత్మాగాంధీ ఆదర్శాలు చిరస్మరణీయమని ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. బాపూజీ, లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో వారు చూపిన పోరాట పటిమ, ధృడ సంకల్పాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్ముడి జీవితం ఆదర్శనీయం

మనుబోలు : జాతిపిత మహాత్మ గాంధీ జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని ఎంపీపీ గుండాల వజ్రమ్మ అన్నారు. స్థానిక రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయాల్లో గాంధీ చిత్రపటానికి అధికారులు సోమవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత జాతినంతా ఏకతాటిపై నిలిపి తెల్లదొరలను తరిమికొట్టిన మహాత్ముడు గాంధీ అని గుర్తుచేశారు. గమ్యమే కాదు దానిని చేరుకునే మార్గం కూడా నిజాయతీగా ఉండాలని గాంధీ చెప్పినట్లు తెలియజేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ ప్రసాద్, ఏఓ రవికుమార్‌రెడ్డి, ఈఓపీఆర్డీ వెంకటరమణ, డీటీ శ్రీకాంత్‌రెడ్డి, వీఆర్వో నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

➡ **పొదలకూరు :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ సాయిగణేష్‌బాబు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని అమరావతి స్కూల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు.

➡ **తోటపల్లిగూడూరు :** మహాత్మగాంధీ జయంతి వేడుకలు సోమవారం వాడవాడలా ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ మండల పరిషత్ కార్యాలయంలో హేమలత ఆధ్వర్యంలో, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లావణ్య ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, వైద్య సిబ్బందిని అధికారులు సన్మానించారు.



వెంకటాచలం : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వీఎస్‌యూ అధ్యాపకులు

వీఎస్‌యూలో..

వెంకటాచలం : మండలంలోని కాకుటూరు వద్ద నున్న వీఎస్‌యూలో గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి ప్రిన్సిపల్ విజయానంద్‌కుమార్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీ జీవితం, ఆయన లక్ష్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

కోవూరు : మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యుడు దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జునరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కవరగిరి శ్రీలత, ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ శివుని నారసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముత్తుకూరు : గాంధీ చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

కోవూరు(బుచ్చిరెడ్డిపాలెం) : బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి మంగళవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

➡ **కోవూరు (విడవలూరు) :** మండల కేంద్రమైన విడవలూరు మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



బుచ్చిరెడ్డిపాలెంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ



విడవలూరు మండల పరిషత్ కార్యాలయంలో..



పొదలకూరు : గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు



పొదలకూరు : జాతిపితకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు



తోటపల్లిగూడూరు : చిన్నచెరుకూరులో గాంధీకి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కోవూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..



మనుబోలు : గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

సర్వేపల్లిలో టీడీపీ ఖాళీ



టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం : సర్వేపల్లి నియోజకవర్గంలో టీడీపీ దాదాపు ఖాళీ అవుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పారు. మండలంలోని పాలిచెర్లపాడు, కాకుటూరు గ్రామాలకు చెందిన 30 టీడీపీ కుటుంబాలు పాలిచెర్లపాడులో సోమవారం జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో పార్టీలో చేరారు. వీరికి మంత్రి కాకాణి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు ప్రారంభమయ్యాయని ఈ సందర్భంగా మంత్రి కాకాణి తెలిపారు.

గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేద్దాం

మనుబోలు : గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజం చేద్దామని సర్పంచ్, ఉపసర్పంచ్‌లు కంచి పద్మమ్మ, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు బాగున్నప్పుడే రాష్ట్రాలు, దేశం బాగుంటుందని మహాత్ముడు అన్నారని, అలాంటి గ్రామాల అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. అనంతరం గ్రామ సమస్యలపై చర్చించారు. రెండో వార్డు సభ్యుడు దండు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కేఆర్‌పురంలో వేసిన లేఅవుట్‌లో స్థలం కేటాయించకుండానే ప్లాట్లు విక్రయిస్తున్నా పంచాయతీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గ్రామంలోని పంట కాలువల పూడికతీసి మరమ్మతులు చేశామని ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ హరేంద్ర తెలిపారు. అయితే దీనిని రైతులు ఖండించారు. కొన్ని కాలువల్లో పూడిక సక్రమంగా తీయలేదని, పనులు నాసిరకంగా చేశారని ఆరోపించారు. ఈ గ్రామసభలో ఎంపీడీఓ ప్రసాద్, కార్యదర్శి వెంకటరమణ, నెడ్‌క్యాప్ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ పద్మమ్మ

శాంతి, అహింసలే జాతిపిత ఆయుధాలు



గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సుధీర్‌నాయుడు

ఇందుకూరుపేట : శాంతి, అహింసలే జాతిపిత మహాత్మగాంధీ ఆయుధాలు అని, వాటితోనే భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారని ఇండియన్ రెడ్‌క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్‌నాయుడు అన్నారు. మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో ఆశ్రమ కన్వీనర్ గణేశం కల్పనమ్మ ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్ముని స్వహస్తాలతో ఈ ఆశ్రమాన్ని ప్రారంభించడం మన అదృష్టమన్నారు. ప్రముఖ రచయిత నాగసూరి వేణుగోపాల్ మహాత్ముని జీవితంలోని ముఖ్య ఘట్టాలను వివరించారు. విశ్రాంత ప్రొఫెసర్ శంకర్ చటర్జీ గాంధీ ఆశయాలను తెలియజేశారు. అనంతరం చిన్నారులు మహనీయుల వేషధారణలో అలరించారు. తొలుత ఆశ్రమంలోని మహాత్మగాంధీతో పాటు స్థల దాత పొనక కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆశ్రమంలో శాశ్వత అన్నదాత సీఆర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఎంసీ మెంబర్ నేతాజీ సుబ్బారెడ్డి, బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ అంజిబాబు, రెడ్‌క్రాస్ మాజీ చైర్మన్ సుబ్రహ్మణ్యం, రవీంధర్‌రెడ్డి, ఆశ్రమ కమిటీ సభ్యులు సుమంత్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, అల్లాభక్షు పాల్గొన్నారు.

నేడు నిడిగుంటపాళేనికి మంత్రి కాకాణి రాక

వెంకటాచలం : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంగళవారం నిడిగుంటపాళెం గ్రామంలో పర్యటిస్తారని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య సోమవారం తెలియజేశారు. ఉదయం 10.30 గంటలకు గ్రామానికి చేరుకుని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

నేడు మైపాడులో ‘గడప గడపకు..’

ఇందుకూరుపేట : మండలంలోని మైపాడు గ్రామంలో ‘గడప గడపకు మన ప్రభుత్వం’ కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ నేత మావులూరు శ్రీనివాసులురెడ్డి, ఏపీ ఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ సోమవారం తెలిపారు. కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరవుతారని తెలియజేశారు.

పింఛన్ కల్పించాలని వినతి



కాకాణికి వినతి పత్రం ఇస్తున్న జగదీష్‌బాబు

మనుబోలు : కంటిచూపు మందగించిన విశ్వబ్రాహ్మణులకు పింఛన్ కల్పించాలని విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి విన్నవించారు. నెల్లూరులోని మంత్రి నివాసంలో వీబీఎస్ నాయకులు పలు సమస్యలపై కాకాణికి వినతి పత్రం అందజేశారు. ఇళ్లు లేని విశ్వబ్రాహ్మణులకు ఇంటి స్థలం కేటాయించాలని, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి స్థలం కేటాయించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో సంఘ నేతలు జగదీష్‌బాబు, ఆలూరు రాము, నాగమణి తదితరులు ఉన్నారు.

రైలు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు



గాయపడిన భానుకిరణ్

వెంకటాచలం : రైలు ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన వెంకటాచలం రైల్వే స్టేషన్ వద్ద సోమవారం రాత్రి జరిగింది. వెంకటాచలానికి చెందిన గజ్జికాల భానుకిరణ్ పూటుగా మద్యం తాగి రైలు పట్టాలు దాటుతుండగా నెల్లూరు వైపు నుంచి గూడూరు వైపు వెళ్తున్న రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భానుకిరణ్‌ను రైల్వే సిబ్బంది అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నేత చేరిక



పార్టీలో చేరిన వారితో ప్రసన్నకుమార్‌రెడ్డి

కొడవలూరు: మండలంలోని మానేగుంటపాడుకు చెందిన టీడీపీ నేత పిన్నంరెడ్డి మాధవరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. నార్తురాజుపాళెంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తమ పార్టీలో పలువురు చేరుతున్నారని వివరించారు. జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని పార్టీలకతీతంగా అందరూ కోరుకుంటున్నారని చెప్పారు. అందరూ సమష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. గ్రామంలో ఏ సమస్య తలెత్తినా అందరూ ఐకమత్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. మానేగుంటపాడు అభివృద్ధికి తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, పార్టీ మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, నేతలు అడపాల మోహనకృష్ణ, కారెంపూడి సుబ్బరామిరెడ్డి, బాలభాస్కర్‌రెడ్డి, దువ్వూరు విజయకుమార్‌రెడ్డి, కాకి సుమన్, సాయిమోహన్‌రెడ్డి, నీలకంఠం శ్రీధర్‌రెడ్డి, కాకి శ్రీనివాసులు, కొండా శ్రీనివాసులురెడ్డి, మాణిక్యరావు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను పరిశీలిస్తున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

- ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

వెంకటాచలం : మద్యం తాగి వాహనాలు నడిపడం, నిబంధనలు అతిక్రమించడం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి హెచ్చరించారు. వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద సోమవారం ఎస్పీ స్వయంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి వాహనదారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు సీటు బెల్ట్ ధరించకపోవడం, మోటారు బైక్‌లో ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సీటింగ్ మొదలైన ఉల్లంఘనలకు ఈ–చలానా ద్వారా జరిమానాలు విధించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాత్రిపూట తిరిగే వాహనదారులను అప్రమత్తం చేస్తూ జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులతో ఫేస్ వాష్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలియజేశారు. అనంతరం వెంకటాచలం పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్‌లను ఆయన పరిశీలించి ప్రమాదాలకు కారణాలను అడిగి తెలుసుకుని నివారణకు చేపట్టాల్సిన చర్యలపై తగిన సూచనలిచ్చారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ హిమవతి, నెల్లూరు రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

పులికల్లులో స్వచ్ఛత – హి – సేవ

పొదలకూరు : మండలంలోని పులికల్లు పంచాయతీలో జాతిపిత గాంధీ జయంతి సందర్భంగా సర్పంచ్ జీవీ సుబ్బమ్మ ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛత – హి – సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వీధులను శుభ్రం చేశారు. 15 రోజుల నుంచి గాంధీ జయంతి వరకు పంచాయతీలో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించినట్లు సెక్రటరీ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛత – హి – సేవ ర్యాలీని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి నిర్వహించారు. పంచాయతీలో పనిచేస్తున్న గ్రీన్‌అంబాసిడర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వై.పెంచలరెడ్డి, జి.నారాయణరెడ్డి పాల్గొన్నారు.



వీధులను శుభ్రం చేస్తున్న సర్పంచ్, సెక్రటరీ